ఈనాడు
epaper.eenadu.net

# సాహిత్య అకాడమీలో పుస్తక ప్రదర్శన

**వడపళని, న్యూస్‌టుడే:** చెన్నైలోని సాహిత్య అకాడమీ ప్రాంతీయ కార్యాలయం 'నేషనల్ బుక్ వీక్' పేరిట ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసింది. సోమవారం ప్రారంభమైన ప్రదర్శన 20వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. తమిళ అభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ అవ్వయ్ అరుళ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. సాహిత్య అకాడమీ కార్యాలయ ఇన్‌ఛార్జి టీఎస్ చంద్రశేఖర రాజు ముఖ్య అతిథికి, ఆహూతులకు స్వాగతం పలికారు. ప్రముఖ రచయితలు డాక్టర్ రమా గురునాథన్, సంధ్య నటరాజన్, దేవి నాచియప్పన్‌లతో పాటు స్థానికులు పలువురు పాల్గొన్నారు.



పుస్తకాలను తిలకిస్తున్న డాక్టర్ అవ్వయ్ అరుళ్ తదితరులు